**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17-11-2017.**

## <u>తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో చోరీలకు పాల్పడే పాత నేరస్థుడు అరెస్ట్</u>

### *652 గ్రాముల వెండి రూ.80 వేలు నగదు స్వాధీనం*

రాత్రి సమయాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్ళను ఎంచుకుని ఇళ్ళతాళాలు పగులగొట్టి నేరాలకు పాల్పడే పాత నేరస్థుడు ది. 17.11.17న సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 652 గ్రాముల వెండి వస్తువులు మరియు రూ. 80 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో... కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలానికి చెంది షేక్ జఫూర్ (25) పాత నేరస్థుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి గతంలో ఇతనిపై తోట్లవల్లూరు, ఉయ్యూరు టౌన్ పరిధిలో పలు దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. జైలు నుండి విడుదలైన తరువాత తన పాత ప్రవృత్తిని మానక మరలా దొంగతనాలను చేయుట ప్రారంభించినాడు. ఈ క్రమంలో నిందితుడు సెప్టెంబర్ నెలలో ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి మసిదు సెంటర్ వద్ద తాళం వేసి ఉన్న ఒక ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డాడు.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై దృష్టి సారించి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు నిందితుల గురించి అందుకున్న పక్కా సమాచారం ఆధారంగా ది. 17.11.17న విజయవాడ పండిట్ నెహ్రూబస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న జఫూర్‌ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 652 గ్రాముల వెండి వస్తువులు మరియు రూ. 80 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --